# లోకం మరియు రాజ్యము అను వాటికి జరుగబోవు తీర్పు

## (Judgment of the World and the Kingdom)

**పాఠ్యోద్దేశం :** క్రియల జాబితా మరియు భూలోక జీవితం అను వాటిని బట్టి ప్రతిసభ్యుని యొక్క శీలాన్ని విశ్లే షించటం అనేది సంఘమునకు జరుపు తీర్పులో వుంటుందని, యుక్త వయస్కులైన లోక ప్రజలకు చేయబడు తీర్పులో నరక శిక్ష, వారికి ఎందుకివ్వ బడిందో వివరించటం ఆరోజున జరుగుతుందని చూపించుట.

### ఉపోద్ఘాతము

*మనుష్యులొక్కసారే మృతి పొందవలెనని నియమింపబడెను; ఆ తరువాత తీర్పు జరుగును. అలాగుననే క్రీస్తు కూడా అనేకుల పాపములను భరించుటకు ఒక్కసారే అర్పింపబడి, తన కొరకు కనిపెట్టుకొనియుండువారి రక్షణ నిమిత్తము పాపము లేకుండ రెండవసారి ప్రత్యక్షమగును.*

*హెబ్రీ. 9:27,28*

*ఒక్కడే ధర్మశాస్త్రమును నియమించి న్యాయము విధించువాడు ఆయనే రక్షించుటకును నశింపజేయుటకును శక్తిమంతుడైయున్నాడు. పరునికి తీర్పు తీర్చుటకు నీవెవడవు?*

*యాకోబు 4:12*

పరలోకమందును, భూమి మీదను యేసుక్రీస్తుకు సర్వాధికార మీయబడినది. అలాగుననే రక్షించుటకును, నాశనము చేయుటకును ఆయన శక్తిమంతుడు. రక్షించుటకు భూమికి ఏతెంచిన ప్రేమ గల, త్యాగముగల ఆ యేసే "*తన ప్రభావమును కనుపరచు దూతలతో కూడ పరలోకము నుండి అగ్నిజ్వాలలలో ప్రత్యక్షమై, దేవుని నెరుగనివారికిని, మన ప్రభువైన యేసు సువార్తకు లోబడని వారికిని ప్రతిదండన చేయుటకు*" తిరిగి వచ్చును (1 థెస్స. 1:5-10). యేసు యొక్క శీలములో ప్రేమ, ఉగ్రత అను రెండును యిమిడియున్నవి. అపొస్తలుడైన యోహాను ఈ రెంటికి తార తమ్యమును చూపించుచు, తన యొక్క దర్శనమును మన కనుగ్రహించెను. కొందరికిది యేసు రెండవ రాకడ సమయమును గూర్చి పరస్పర విరుద్ధమైన దృక్పథముగా నున్నది. గొఱ్ఱెపిల్ల సంఘము అను తన పెండ్లి కుమార్తె కొరకు నిరీక్షించుచున్నట్లుగా యేసును అనగా గొఱ్ఱె పిల్లను యోహాను దర్శనములో చూచెను. అయితే, అతడు రాజైన యేసు తీర్పు తీర్చుచున్నట్లుగాను, యుద్ధము జరిగించుచున్నట్లుగాను కూడా చూచెను (ప్రకటన. 19:7-16).

దేవుని యొక్క స్వభావ సంపూర్ణతను కొందరు అర్థము చేసుకొన శక్తిమంతులు కానందున, నరకము యొక్క ఉనికిని పూర్తిగ తిరస్కరించు ప్రయత్నము మన కాల ములో జరుగుచున్నది. కొందరైతే యిప్పుడే, భూమి మీదే, నరకమును అనుభవించుచున్నామని సూచించుచున్నారు. కాని, వారు పరలోక వాస్తవమును గట్టిగా నమ్ముచున్నారు. మనము బైబిలు గ్రంథమును పొంది యుండని యెడల పరలోక మును గూర్చి మనకేమియు తెలియదు. అయినను పరలోకమును వర్ణించు అదే బైబిలు అగ్ని గంధకములతో మండు అంధకార నరకమును గూర్చియు, దానిలో పడవేయబడినవారు ఏడ్చుచు పండ్లు కొరుకుచు నుందురని కూడా వర్ణించుచున్నది. వాస్తవ మునకు ఒక్క వాక్యములోనే యేసుక్రీస్తు నిత్యశిక్ష, నిత్య జీవము అను వాటిని గూర్చి మాట్లాడెను.

"వీరు నిత్యశిక్షకును నీతిమంతులు నిత్యజీవమునకు పోవుదురు." మత్తయి 25:46

క్రైస్తవుని తీర్పుకొరకైన సాధారణ క్రమమును గూర్చి ఈ పాఠములో చదువుకొందము. మన తీర్పుకొరకైన ఉద్దేశమును సూత్రమును అర్థం చేసుకొందాము. అలాగే తమ జీవితముల కొరకై దేవునియొక్క ఉద్దేశ్యములను తిరస్కరించిన వారిపై దేవుడు ఉగ్రత రౌద్రము అను వాటిని ఎట్లు కుమ్మరించునో కూడ మనము చూచె దము. క్రింది పాఠములో బహుమతులు శిక్షలను గూర్చి చర్చించుదము.

### పాఠము

మానవ విశేషకమైన దేవుని రాజ్యమైయున్న క్రీస్తు సంఘములో ప్రస్తుతము యేసుక్రీస్తు చాలా చురుకైన రాజుగా, కనికరముగల ప్రధానయాజకుడుగా పని చేయుచున్నాడు. సిలువలో తానే బలిగా అర్పించుకొనిన అర్పణ నేటికిని తన రాజ్య పౌరుల పాపములను శుద్ధీకరించుటకు పనిచేయుచున్నది. "*లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకే గాని లోకమునకు తీర్పు తీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంపలేదు*" అని యేసు చెప్పెను (యోహాను 3:17). అయినను, ఆయన మొదటి ప్రత్యక్షత విషయములో మాత్రమే అది యదార్థము. ఏలయనగా "*తండ్రి ఎవనికిని తీర్పు తీర్చడు కాని తండ్రిని ఘనపరచునట్లుగా అందరును కుమారుని ఘన పరచవలెనని తీర్పు తీర్చుటకు కుమారునికి సర్వాధికారము అను గ్రహించి యున్నాడు*" అని క్రీస్తే చెప్పియున్నాడు (యోహాను 5:22). యేసు యొక క్రొత్త పాత్రను స్వీకరించు యొకదినము రాబోవుచుండెను. అదే ఆయన మానవు లందరికి తీర్పు తీర్చుపాత్ర. యేసు యొక్క తదుపరి ప్రత్యక్షత ఈ పాత్రను నెరవేర్చు ఉద్దేశము కొరకని తిమోతికి అనుగ్రహింపబడిన ఈ క్రింది సమాచారమును బట్టి తెలిసికొనగలము.

*దేవుని యెదుటను సజీవులకును మృతులకును తీర్పు తీర్చు క్రీస్తుయేసు ఎదుటను, ఆయన ప్రత్యక్షతతోడు ఆయన రాజ్యము తోడు, నేను ఆనబెట్టి చెప్పున దేమనగా వాక్యమును ప్రకటించుము సమయమందును అసమయమందును ప్రయాసపడుము సంపూర్ణమైన దీర్ఘశాంతముతో ఉపదేశించుచు ఖండించుము గద్దించుము, బుద్ధి చెప్పుము.* *2 తిమోతి 4:1,2*

యేసు పాత్రను గూర్చిన దేవుని మనస్సును యేసు పరలోకమునకు తిరిగి వెళ్లిన తరువాత దేవుడు మార్చుకొనెనని దీని భావము కాదు. ఏలయనగా, మన ప్రభువైన యేసు ద్వారానైన

తీర్పును గూర్చి యూదా చెప్పుచు ఆదాము నుండి ఏడవ వాడైన హనోకు కూడా ప్రవచించెనని పలికెను.

*ఆదాము మొదలుకొని యేడవ వాడైన హనోకు కూడా వీరినిగూర్చి ప్రవచించి యిట్లనెను ఇదిగో అందరికిని తీర్పు తీర్చుటకును, వారిలో భక్తిహీనులందరును భక్తిహీనముగా చేసిన వారి భక్తిహీన క్రియలన్నిటిని గూర్చియు, భక్తిహీనులైన పాపులు తనకు విరోధముగా చెప్పిన కఠినమైన మాటలన్నిటినిగూర్చియు వారిని ఒప్పించుటకును, ప్రభువు తన వేలవేల పరిశుద్ధుల పరివారముతో వచ్చెను. యూదా 14,15*

దీనిని గూర్చి క్రొత్త నిబంధన వ్రాసిన వారు ప్రస్తావించినట్లు సొలొమోను కూడా తీర్పుదినము వచ్చునని ఎరుగును. అతడు ఈ క్రింది నిర్ణయమునకు వచ్చెను.

*ఇదంతయు వినిన తరువాత తేలిన ఫలితార్థమిదే దేవునియందు భయభక్తులు కలిగి యుండి ఆయన కట్టడలనుసరించి నడుచుచుండ వలెను, మానవ కోటికి ఇదియేవిధి. గూఢమైన ప్రతి యంశమును గూర్చి దేవుడు విమర్శచేయు నప్పుడు ఆయన ప్రతి క్రియను, అది మంచిదే గాని చెడ్డదే గాని, తీర్పులోనికి తెచ్చును. ప్రసంగి. 12:13, 14*

ఈ ప్రవచనములు చాలకాలము క్రిందట వ్రాయబడినందున చాలమంది వీటిని లక్ష్యపెట్టుట లేదు. యేసు మరియు ఆయన తీర్పు తీర్చుటను గూర్చి అపొస్తలుడైన పేతురు పరిశుద్ధాత్మ ప్రేరేపణ ద్వారా ప్రస్తుత నిర్లక్ష్య వైఖరిని (apathy) గూర్చి ముందుగా పలికెను.

*అంత్య దినములలో అపహాసకులు అపహసించుచు వచ్చి తమ స్వకీయ దురాశల చొప్పున నడుచుకొనుచు ఆయన రాకడను గూర్చిన వాగ్దాన మేమాయెను? పితరులు నిద్రించినది మొదలుకొని సమస్తమును సృష్టి ఆరంభమునన్నుట్లే నిలిచియున్నదే అని చెప్పుదురని మొదట మీరు తెలిసికొనవలెను. ఏలయనగా పూర్వమునుండి ఆకాశముండెననియు, నీళ్లలో నుండియు నీళ్ల వలనను సమకూర్చబడిన భూమియు దేవుని వాక్యమువలన కలిగెననియు వారు బుద్ధిపూర్వకముగా మరతురు. ఆ నీళ్ల వలన అప్పుడున్నలోకము నీటివరదలో మునిగి నశించెను. అయితే ఇప్పుడున్న ఆకాశమును భూమియు భక్తిహీనుల తీర్పును నాశనమును జరుగు దినము వరకు అగ్నికొరకు నిలువచేయబడినవై, అదే వాక్యము వలన భద్రము చేయబడియున్నవి. 2 పేతురు 3:3-7*

పేతురుచే ముందుగా చెప్పబడినదియు, నానాటికి పెరిగిపోతున్నదియునైన అపహాసకుల సంఖ్యను తగ్గించవలెనని ఫేలిక్సు లాంటి వారిని భయపెట్టుటకు పౌలులాంటి అనేక మంది సువార్తికులు మన కాలములో మనకు అవసరము (అపొ. కార్య. 24:24,25). అపహాసకులు అపహసించుచున్నను కాలము ఎంతో గతించి పోవుచున్నను విశ్వాసులైన క్రైస్తవులు "మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క ప్రత్యక్షత కొరకు ఆశతో ఎదురు చూచుచున్నారు"(1 కొరింథీ. 1:7; యాకోబు 5:7,8; ఫిలిప్పీ.1:10; 1 థెస్స. 1:10; 2 తిమోతి 1:12; తీతు. 2:13). ఈ క్రింది లేఖనములో యేసు తానే తన యొక్క రాకను గూర్చియు, తీర్పు దృశ్యమును గూర్చియు మన కొరకు వివరించి యున్నాడు.

*తన మహిమతో మనుష్యకుమారుడును ఆయనతో కూడ సమస్త దూతలను వచ్చునప్పుడు ఆయన తన మహిమగల సింహాసనము మీద ఆసీనుడై యుండును. అప్పుడు సమస్త జనములు ఆయన యెదుట పోగుచేయబడుదురు గొల్లవాడు మేకలలో నుండి గొఱ్ఱెలను వేరుపరచునట్లు ఆయన వారిని వేరుపరచి తన కుడివైపున గొఱ్ఱెలను ఎడమవైపున మేకలను నిలువబెట్టును. మత్తయి 25:31-33*

దేవదూతల సమూహముతో యేసు రాబోవుచున్నాడు. మృతులకును సజీవుల కును ఆయన తీర్పు తీర్చును. యేసు ప్రత్యక్షమైనప్పుడు పునరుత్థానము సంభ వించునని ముందలి పాఠములలో నేర్చుకొనియుంటిమి. "అయితే ఇప్పుడున్న ఆకాశమును భూమియు భక్తిహీనుల తీర్పును నాశనమును జరుగుదినమువరకు అగ్నికొరకు నిలువచేయబడినవై, అదే వాక్యము వలన భద్రము చేయబడియున్నదని" పేతురు చెప్పెను (2 పేతురు 3:7). యేసుక్రీస్తు ప్రత్యక్షమైన తరువాత ఈ సంఘటనల పరంపర ఈ క్రింది చెప్పబడిన కలయికతో సంభవించవచ్చును. లోకము కాలిపోవుట, పునరుత్థానము, ఆ మీదట తీర్పు, లేక పునరుత్థానము, తీర్పు, ఆ మీదట లోకము కాలిపోవుట లేక పునరుత్థానము లోకము కాలిపోవుట ఆ మీదట తీర్పు. బహుశా ఈ లోకము కాలిపోవుట, తీర్పు ఒకేమారు జరుగును. మన దేహములు మార్పు చెందుట లేక పునరుత్థానములో పాలుపొందుట సంభవించిన తరువాత విశ్వాసులైన క్రైస్తవుల మైన మనకు భౌతిక లోకముతో అవసరముండదు గాన యేసు వచ్చిన వెంటనే లోకము కాలిపోవును.

వెయ్యేండ్లపాలనావాదులు యేసు తిరిగి వచ్చుచున్నప్పుడు భూమి మీద వెయ్యేండ్లు పాలించునని చెప్పుదురు. అయినను యోహాను ప్రకటనలోని అలంకారిక వ్రాతలో తప్ప అట్టి పరిపాలనకు సంబంధించిన జాడే మనకు లేదు (ప్రకటన. 20:2,3). రెండవ ఆకాశమును గూర్చిన ఏ ఆలోచనయైనను, లేక రోమన్ కేథలిక్ సంఘము యొక్క మృతుల లోకము నుండి విమోచనకు సంబంధించిన ఏ బోధ గాని తీర్పును గూర్చి బైబిలులో మనము చదువు దేనికైనను సంబంధములేని అన్య బోధయే. "మానవుల బోధల" పై ఆధారపడు ఎవడైనను, మత్తయి 25:1-13 లో యేసు యొక్క ఉపమానములోని బుద్ధిలేని ఐదుగురు కన్యల వలె తాము "వెలుపల నుండుట" కనుగొందురు.

అలాగే, దేవుని రాజ్యమునకు సంబంధించినంతవరకు మానవులు సృష్టింపబడుట లోని ఉద్దేశమును, తీర్పునందు సంభవించు సంగతులను మనము అర్థము చేసికొనిన తరువాత భూమి మీద మరొక వెయ్యి సంవత్సరముల పాలన యొక్క ఉద్దేశము ఏదైనను చూడగలుగుట అసంభవము. అది వెయ్యి సంవత్సరముల పరిపాలనైనా, ఒక రోజు పరిపాలనైనా-యేసు ఇప్పుడు పరిపాలిస్తున్నాడని నమ్మినట్లయితే, ఆ సిద్ధాంతం పసలేనిదిగా కనిపిస్తుంది. ఏమైనను ఏది జరగబోవునో అది జరుగును కాని ఈ లోక నటన గతించిపోవుచున్నది (1 కొరింథీ.7:31).

లోకజనులకు మరియు దేవదూతలకు తీర్పు తీర్చబడునపుడు అందులో విశ్వాసు లైన క్రైస్తవులు కొంత పాత్రను కలిగియుందురని ఈ క్రింది లేఖనములు సూచించుచున్నవి. క్రింది అంశము ఆసక్తికరము మరియు ప్రేరేపింపదగినదైనప్పటికి, దీనిని గూర్చి ఇతర దైవ ప్రేరిత సమాచారం లేనందున మనం దీనినిక్కడ విడిచిపెడదాము.

> *యేసు వారితో ఇట్లనెను - (ప్రపంచ) పునర్జననమందు మనుష్య కుమారుడు తన మహిమగల సింహాసనము మీద ఆసీనుడై యుండునపుడు నన్ను వెంబడించిన మీరును పండ్రెండు సింహాసనముల మీద ఆసీనులై ఇశ్రాయేలు పండ్రెండు గోత్రములవారికి తీర్పు తీర్చుదురు.*
>
> *మత్తయి 19:28*

> *పరిశుద్ధులు లోకమునకు తీర్పు తీర్చుదురని మీరెరుగరా? మీవలన లోకమునకు తీర్పు జరగవలసియుండగా, మిక్కిలి అల్పమైన సంగతులనుగూర్చి తీర్పు తీర్చుటకు మీకు యోగ్యత లేదా? మనము దేవదూతలకు తీర్పు తీర్చుదుమని యెరుగరా? ఈ జీవన సంబంధమైన సంగతులను గూర్చి మరి ముఖ్యముగా తీర్పు తీర్చవచ్చునుగదా. 1 కొరింథీ. 6:2,3*

**తీర్పు కొరకైన దేవుని ఉద్దేశము** ఇప్పుడు ఆలోచింతము. బైబిలు చరిత్రను గూర్చిన మన అధ్యయనములో సరియైన వాతావారణమును సిద్ధపరచి, దానిని కొనసాగించుటకు దేవుడు ఎన్నో సందర్భములలో తన ప్రజలను ప్రత్యేకించి యుండెనని మనము చూచియుంటిమి. జలప్రళయ కాలమందును, కల్దీయులలో నుండి అబ్రా హాము పిలువ బడినప్పుడును ఐగుప్తులో నుండి దేవుడు తన ప్రజలను వెలుపలికి రప్పించి పాలస్తీన నుండి కనానీయులను తొలగించినప్పుడును అది సంభవించినది. ఆత్మీయ పెరుగుదలను వృద్ధి చేసికొనుటకై ఈ విధముగా దేవుడు తన ప్రజలను ప్రత్యేకించి యుండెను. తీర్పు కొరకైన ఒక ఉద్దేశమేమనగా సమస్త భక్తిహీనత నుండియు, దుష్ట మనుష్యుల నుండియు దేవుడు తన ప్రజలను చిట్టచివరిగా ప్రత్యేకించుట. చివరగా ఈసారి ప్రత్యేకించుట ఆత్మీయ పెరుగుదల కొరకు మాత్రము కాదు, కాని దేవుని ఆనందము కొరకును, చెడును ఇక సహించనవసరములేని ఒక సమాజమును విశ్వాసులైన క్రైస్తవులు అనుభవించు నిమిత్తమును జరుగును. పరలోకములో దేవుని రాజ్యములో ఇట్టి స్థితియుండును. (2 థెస్స. 1:5-10).

మూర్ఖులైన లోకస్తులు, దేవుని రాజ్య పౌరుల మధ్య తీర్పు దినమున విభజన జరుగును. అన్ని కాలాలలో జీవించిన ప్రతివారు హాజరగుటను ఆలోచించుము. అలాగుననే సంఘములోను జీవ నియమము ద్వారా నడిచిన వారిని దుర్నీతి పరులలో నుండి వేరుచేయుట జరుగును "ఒకప్పుడు రక్షింపబడిన వాడు ఎన్నడు రక్షింపబడిన వాడే" అను అబద్ధ బోధను గట్టిగా హత్తుకొనిన వారు గుర్తింపవలసిన దేమనగా, దేవుని రాజ్యములో నుండి ఆటంకములగు సకలమైనవాటిని, దుర్నీతిపరులను సమకూర్చి అగ్ని గుండములో పడవేయుదురు. మత్తయి 13:24-30లో గోధుమలు-గురుగులు అను యేసు యొక్క ఉపమానమును, 35-43 వచనములలో ఆయన యిచ్చిన వివరణను, మత్తయి 13:47-50 లోని వలను గూర్చిన యేసు యొక్క ఉపమానమును దయతో చదువుము. అలాగే మోషే ధర్మశాస్త్రము ద్వారా నీతిమంతులుగా తీర్చ బడుటకు వెదకియుండిన గలతీయ క్రైస్తవులు క్రీస్తులోనుండి బొత్తిగ వేరు చేయబడుదు రనియు, కృపలోనుండి తొలగిపోదు రనియు అపొస్తలుడైన పౌలు వారిని హెచ్చరించెనని కూడ గమనింపుము (గలతీ. 5:4). అన్య జనులలోని క్రైస్తవులు అవిశ్వాసులైన యెడల వారు "నరికి వేయబడుదుర"ని వారికి పౌలు చెప్పెను (రోమా. 11:19-23). "తీర్పు దేవుని యింటియొద్ద ఆరంభమగు కాలము వచ్చియున్నది అది మన యొద్దనే ఆరంభ మైతే దేవుని సువార్తకు అవిధేయులైన వారి గతి యేమవును?" అని అపొస్తలుడైన పేతురు అడిగినాడు (1 పేతురు 4:17). కొందరు తిరిగి జన్మించిన సంఘ సభ్యులు నరకానికి వెళ్ళవచ్చును.

తీర్పు అనునది అంతిమ విభజన అయితే అది అంతకంటే అధికమే. కేవలము విభజన కంటే దుష్టులకు తీర్పు చాలా కఠినమైనదిగా వుండును. దేవుని సేవకులను హింసించి, ఆయన పరిశుద్ధ నామమును దూషించిన వారిపై ఉగ్రత క్రుమ్మరింపబడు దినమదే (రోమా. 2:5). ఈ క్రింది లేఖనములను ఆలోచించుము.

> *-పగతీర్చుట నా పని, నేనే ప్రతిఫలమిత్తుననియు, మరియు - ప్రభువు తన ప్రజలకు తీర్పు తీర్చును అనియు చెప్పిన వానిని ఎరుగుదుము గదా. జీవముగల దేవుని చేతిలో పడుట భయంకరము.*
>
> *హెబ్రీ. 10:30,31*

> *ప్రియులారా, మీకు మీరే పగతీర్చుకొనక, దేవుని ఉగ్రతకు చోటియ్యుడి - పగతీర్చుట నాపని, నేనే ప్రతిఫలము నిత్తును అని ప్రభువు చెప్పుచున్నాడని వ్రాయబడి యున్నది. రోమా. 12:19*

> *కావున భూమిమీదనున్న మీ అవయవములను, అనగా జారత్వమును, అపవిత్రతను, కామాతురతను, దురాశను, విగ్రహారాధనయైన ధనాపేక్షను చంపివేయుడి. వాటి వలన దేవుని ఉగ్రత అవిధేయుల మీదకి వచ్చును. కొలస్సీ. 3:5, 6*

యేసు రెండవమారు వచ్చునప్పుడు పాపులందరి మీద సంపూర్ణమైన పగ తీర్చు కొనును. ఏలయనగా లోకములో వారు అక్రమముతో నిండుకొని మారుమనస్సు లేని హృదయముగల వారుగను, యేసు రక్తమునందు విశ్వాసము లేని వారుగను జీవించినందున దేవుని మనస్సులో నుండి వారి పాపములు తొలగిపోలేదు. "దేవుని కుమారుని పాదములతో త్రొక్కినవారైన కొందరు సంఘ సభ్యులును, క్రైస్తవులను హింసించివారైన లోక జనులును కూడా దేవుని ఉగ్రతకు గురౌదురు (హెబ్రీ. 10:26-28 రోమా 12:18-21). శిక్షలోవుంచబడిన వారిని తీర్పుదినము వరకు కావలిలో వుంచుట" ఎట్లో ప్రభువు ఎరుగును. తమ నివాస స్థలమును విడిచిన దేవదూతలను, మహా

దినమున జరుగు తీర్పు వరకు కటికచీకటిలో నిత్యపాశములతో ఆయన బంధించి భద్రము చేసినట్లే "శిక్షలో వుంచబడిన వారిని తీర్పు దినము వరకు కావలిలో వుంచుట" ఎట్లో దేవునికి తెలియును (2 పేతురు 2:9,10; యుదా 6). "*భేదములు పుట్టించి, సత్యమునకు లోబడక దుర్నీతికి లోబడువారి మీదకి దేవుని ఉగ్రతయు రౌద్రమును వచ్చును. దుష్కార్యము చేయు ప్రతి మనుష్యుని ఆత్మకు మొదట యూదునికి, గ్రీసు దేశస్థునికి కూడా, శ్రమయు వేదనయు కలుగనని*" రోమాలోని క్రైస్తవులకు చెప్పబడినది (రోమా. 2:8,9). మన తదుపరి పాఠములో నశించిన వారి స్థితిని గూర్చి మనము ఎక్కువగా చదువుకొందుము.

క్రైస్తవులమైన మనము యేసు వలె నుండవలసిన వారమైయుండగా ఆయన వలె ఉగ్రులమగుటలో తప్పేమున్నది? అని మనం అడుగవచ్చును. పరిపూర్ణుడైన యేసు సంపూర్ణమైన వ్యక్తిగా వ్యవహరించగలిగి తన ఉగ్రతలో కూడా ఆయన ప్రేమింప గలవాడై యుండగలడు. మనమింకను పరిపూర్ణులము కానందున మన శత్రువులపై క్రైస్తవులమైన మనము పగ తీర్చుకొనుట మానవలెనని దేవుడు చెప్పుచున్నాడు. "*ఎందుకనగా నరుని కోపము దేవుని నీతిని నెరవేర్చదని*" యాకోబు చెప్పెను (యాకోబు 1:20).

తీర్పు దినమునకు సంబంధించిన విషయములను గూర్చి ఎవరును ఆశ్చర్య పడవలసిన అవసరము లేదు. ఏలయనగా దానిని గూర్చి బైబిలు గ్రంథములో వివరముగా బయలు పరచబడినది . "*నన్ను నిరాకరించి నా మాటలను అంగీకరింపని వానికి తీర్పు తీర్చువాడొకడు కలడు నేను చెప్పిన మాటయే అంత్య దినమందు వానికి తీర్పు తీర్చును*" అని యేసు చెప్పెను (యోహాను 12:48). యేసు బోధల ఆధారముగా తీర్పు జరుగును. అది వ్యక్తిగతమును అత్యంత సన్నిహితమునై యుండును. మరుగు పరచబడిన సంగతులతో పాటు మనుష్యుల రహస్యములు బయలుపరచ బడును (రోమా. 2:16; 1 కొరింథీ. 4:5). మనుష్యులు వ్యర్థముగా పలికిన ప్రతి మాటయు చర్చించబడును (మత్తయి 12:36). "*కొందరి పాపములు తేటగా బయలుపడి న్యాయపు తీర్పునకు ముందుగా నడుచుచున్నవి, మరి కొందరి పాపములు వారివెంట వెళ్లుచున్నవి*" అని పౌలు చెప్పెను (2 తిమోతి 5:24). మంచి కార్యములు, చెడ్డ కార్యములు రెండును విలువ కట్టబడును (1 కొరింథీ. 5:10). ఇది పాపులకును అలాగే పరిశుద్ధులకును సమానముగా వర్తించును. "ఎవని పేరైనను జీవ గ్రంథమందు వ్రాయబడినట్లు కనబడనియెడల వాడు అగ్నిగుండములో పడవేయబడును"ని యోహాను కూడా చెప్పినాడు (ప్రకటన 20:15).

గొఱ్ఱెపిల్ల యొక్క జీవ గ్రంథము, యేసుతో పరలోక ప్రయాణము కొనసాగించు వారి పేర్లు వ్రాయబడిన గ్రంథము (ప్రకటన. 21:27). యేసు యొక్క రక్తము ద్వారా తమ పాపములను కడుగుకొనని వాడును, ఆయనను సేవించని వారును అయిన యుక్తవయస్కులెవరైనను దేవుని సన్నిధిలో నివసించుటకు తగిన వస్త్రములను కలిగి యుండలేరు (మత్తయి 22:11,12; ప్రకటన. 19:7-9). దీని భావమేమనగా ఈ ప్రజల కొరకైన తీర్పు వారెందుకు నరకమునకు వెళ్లుచున్నారో అను దాని వివరణను కలిగి యున్నది (మత్తయి 25:41-46). వారెక్కడికి పోవుచున్నారు? అను దానిని గూర్చిన ప్రశ్నయే లేదు, "*అందుచేతను పరలోకమందున్నవారిలో గాని, భూమి మీద ఉన్న వారిలో గాని, భూమి క్రింద ఉన్నవారిలో గాని, ప్రతివాని మోకాలును యేసు నామమున వంగునట్లును, ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయన అధికముగా హెచ్చించి, ప్రతి నామము నకు పైనామమును ఆయనకు అనుగ్రహించెను*" (ఫిలిప్పీ. 2:9-11), అని పౌలు చెప్పిన మాటను వారు నెరవేర్చవలసియున్నది. "ఎవని పేరైనను జీవగ్రంథమందు వ్రాయిబడి నట్టు కనబడనియెడల వాడు అగ్నిగుండములో పడవేయబడెను" (ప్రకటన 20:15)అని యోహాను చెప్పాడు.

లోకము ఏ ప్రమాణముతో తీర్పుపొందునో అదే ప్రమాణముతో క్రైస్తవులు కూడా తీర్పుపొందుదురు. అయితే "*నా సహోదరులారా బోధకులమైన మనము మరి కఠినమైన తీర్పు పొందుదుమని తెలిసికొని మీలో అనేకులు బోధకులు కాకుండుడి*" అని యాకోబు చెప్పిన దానిని బట్టి మన యొక్క క్రియలు జరిగింపని రీతిని బట్టి విలువ కట్టబడును (యాకోబు 3:1). మరియొక విధముగ చెప్పవలెననిన దేవుని వాక్యము తీర్పునకు ప్రమాణము అయితే, యేసు వలన మన జీవితములు తూచ బడుట మన యొక్క సామర్థ్యములు, అవకాశములు మరియు సేవలోని కాలము అను వాటి మీద ఆధారపడియుండును.

క్రైస్తవులుగా మనయొక్క తీర్పును గూర్చి ఎంత స్పష్టమైన భావనను కలిగి యుందుమో, అంత చక్కగ ఆ దినముకొరకు మనము సిద్ధపడుదుము. మన నిత్యత్వ మంతా తీర్పులో రాబోవు ఫలితము మీద ఆధారపడియున్నది. జ్ఞాపకముచేసి కొనవలసిన ముఖ్య విషయమేమనగా, నిత్యత్వములో రెండే రెండు వర్గములుండును. శిక్షింపబడినవారు, బహుమానములు పొందినవారు. బహుమానము పొందవలెననిన మనము విశ్వాసముగల గృహనిర్వాహకులము కావలసియున్నది. శిక్షింపబడినవారిలో మరలా రెండు వర్గములు, చెడ్డ గృహ నిర్వాహకులు గృహ నిర్వాహకత్వమును ఎన్నడును అంగీకరించనివారు. మత్తయి 25:14-30, లూకా 19:11-27లలో యేసు యొక్క ఉపమానములను దయచేసి చదువుము.

పైన చెప్పబడిన రెండు ఉపమానములను జాగ్రత్తగా చదివిన తరువాత తన గృహనిర్వాహకుల కొరకైన తీర్పును లెక్కగట్టుటకు **యేసు వేరు వేరు ఆధార (విషయము)లను** ఉపయోగించునని మనము అర్థము చేసికొనగలము. మత్తయి ద్వారా వ్రాయ బడిన ఉపమానములో వేరు వేరు గృహ నిర్వాహకుల విషయమై వేరు వేరు సంఖ్యలుగల మూడు ఆధార విషయములున్నవి. ఆ మూడును ఏమనగా వారి స్వంత సామర్థ్యము, వారి రాజు వారికిచ్చిన తలాంతులు. ఈ రెండిటిపైని

గృహ నిర్వాహకత్వమువలని వచ్చు సంపాద్యము. యేసు ఉపమానము ప్రకారము మన తీర్పులోని ఒక భాగము OA+T=G అను ఈ సూత్రము పై ఆధారపడియుండును. OA అనగా own ability సొంత సామర్థ్యము T అనగా Talents, తలాంతులు మరియు G అనగా Gain, సంపాద్యము (సొంత సామర్థ్యము + తలాంతులు = సంపాద్యము.) ఉపమానములో ప్రతివానికి సామర్థ్యము కలదనియు, కనీసము ఒక్క తలాంతునైనా తీసుకొనుటకు తగిన సామర్థ్యమున్నదనియు, సంపాద్యము అందరి నుండి కోరబడుచున్నదని మనము గమనింపవలసి యున్నది. యివ్వబడిన అదే సొమ్ముతో తిరిగి వచ్చుట చాలదు. పరిపూర్ణుడైన వ్యక్తిచేత మన సంపాదన పరీక్షించబడుతుంది. మన న్యాయాధిపతి మానవుల కన్న శ్రేష్ఠుడు కాబట్టి ఆయన పరీక్షిస్తాడు.

క్రైస్తవ గృహనిర్వాహకత్వమును గూర్చిన తీర్పు కొరకైన ఆధారమును పూర్తిగా అర్థము చేసుకొనుటకు ఈ సూత్రమును గూర్చి సాధ్యమైనంత అనుభవ పూర్వకముగా ఉందాము. మన సొంత సామర్థ్యము మన జీవితములోని పాత్రయైయుండును. ఉదాహరణకు భార్యభర్తలు పిల్లలను కని,పెంచ గల సామర్థ్యము కలిగియున్నారు. డబ్బు గడించుట, మాట్లాడుట, పాడుట, ఉపదేశించుట, నడిపించుట, హెచ్చరించుట అను సామర్థ్యములు మరి కొందరు కలిగి యున్నారు. సామర్థ్యములను గూర్చిన జాబితాకు ముగింపులేదు. తమకు సామర్థ్యము లేదని కొందరు చెప్పుకొందురు. కాని యేసు అందుకు అంగీకరించడు.

తమ సొంత సామర్థ్యములను ఆధారముగా చేసికొని వేరు వేరు సంఖ్యలలో తలాంతులు పంచబడినవని దయతో గమనించండి. తలాంతు అను మాట సాధారణ ప్రయోగమును బట్టి కొందరు కొన్నిమారులు మానవుడు సాంకేతిక పరముగ నేర్చుకొనిన వాటిగా పొరపాటుగా వ్యాఖ్యానించుచున్నారు. అట్లయిన, తలాంతులు వేనిని సూచించును? అవి ఏవైనను యజమాని కోరిన సంపాద్యమును సంపాదించు ప్రతీది తలాంతులను సూచించునని మనకు తెలియును. రాజ్యకుమారులను దేవుడు కోరుచున్నందున తలాంతులను మనము యుక్తముగా వినియోగించిన యెడల దేవునికి అలాంటి కుమారులను అవి అనుగ్రహించునని మనము నిర్ధారించవచ్చును.

దేవునిరాజ్యమును సంఖ్యలోను నాణ్యతలోను విస్తరింపచేయు "సాధనములే" తలాంతులు. కేవలము తలాంతులే ఈ విస్తరణకు హేతువు కావు కాని, తలాంతులతో పాటు మన సామర్థ్యము కలిసినప్పుడే దేవుని కోరికను సఫలము చేయగలవు. దేవుని నుండి వచ్చు ప్రతీది తలాంతును సూచించును. దేవుని రాజ్యము కొరకైన సంపాద్యమును సంపాదించుటకు అవి ఉపయోగింపబడును, కావున రాజ్య విత్తనము అయిన "దేవుని వాక్యము" లాంటివి తలాంతులను సూచించును (లూకా 8:11). క్రైస్తవులు మాట్లాడగల సామర్థ్యము గలవారై మాటలను గ్రహించుటకు వారికి దోహదము చేయు విద్య యుండినను, దేవుని కొరకు ఉత్పత్తి చేయుటకు అది చాలదు. బోధించుటకు ఉపదేశించుటకు దేవుడు మనకు శక్తివంతమైన సందేశము ఇవ్వవలెను. ఆయన మనకు దైవ వాక్యము నిచ్చును. శక్తిగల కుమారులకు ఆయన క్రొత్త యుగమును లేక స్థితిని అనుగ్రహించవలసియున్నది. కావున, క్రీస్తులోని ఆశీర్వాదములన్నియు తలాంతులుగ వర్గీకరించ వచ్చును. నిజానికి అనేకులైన కుమారులను మహిమకు తెచ్చుటకు దేవుడు మనకు అనుగ్రహించు ప్రతీది తలాంతులను సూచించును.

ఎవరి సామర్థ్యము చొప్పున వారికి వేరు వేరు సంఖ్యలలో తలాంతులు అను గ్రహింపబడినవని గమనింపుము. ఒక క్రైస్తవుని కంటె దేవుడు మరియొక క్రైస్తవునికి ఎక్కువగా వాక్యమును గాని, క్రీస్తులోని ఆశీర్వాదములను గాని యిచ్చునా? అవును ఒక విధముగా చూచిన యెడల అంతే, ఎందుకంటె, ఉపమానములో కొందరు ఐదు, కొందరు రెండు మరికొందరు ఒకే ఒక తలాంతును పొందియున్నారు. అనుమానము లేకుండ, దేవుని వాక్యము ద్వారా మన విశ్వాసం ఉత్పత్తి అయినప్పటికిని, దేవుడు బోధించుటకు, ప్రకటించుటకు తన వాక్యమును ఇచ్చినప్పుడు అది మన సొంత సామర్థ్యములో భాగమవుతుంది. ఏలయనగా, సువార్త ప్రకటించుటకును కావలసిన సొంత సామర్థ్యము కలిగి ఐదు తలాంతులను పొందిన క్రైస్తవులు రెండుగాని, ఒకటి గాని పొందని క్రైస్తవుల కంటే దేవుని వాక్యము విషయములలో ఎక్కువ ప్రాముఖ్యతగల గృహ నిర్వాహకులై యుందురు. క్రైస్తవులు కొన్ని సహజ సామర్థ్యాలు కలిగి, బోధించుట, ప్రకటించుటలో వాటిని సాధకం చేసి మన రాజుకు ఏదో ఒకటి ఇచ్చుటకు పెట్టుబడి పెట్టుటకు సిద్ధముగా ఉండవలెను. కొందరికి ఐదు, కొందరికి రెండు, కొందరికి ఒకటి చొప్పున యేసు తన దైవిక వాక్య తలాంతులను జతచేయును. ఈ పద్ధతిలో కొందరు క్రైస్తవులు ఇతరుల కంటే ఎక్కువ వాక్యము, దీవెనలు పొందుతారు. సహజ సామర్థ్యములు కలిగి సువార్త ప్రకటించుటకును, బోధించుటకును మన OA+T=G అను సూత్రముం డునని నమ్మువారు జ్ఞాపకము చేసికొనవలసినదేమనగా, దేవుడు తలాంతులను వృద్ధి చేయు రీతిగానే మన జీవితముల నుండి సంపాద్యము కొరకైన ఆయన ఆశలను పెంచుకొనుచుండును.

తీర్పు, తలాంతులు మరియు సంపాద్యము దేవునికి చెందినట్టివి. మన సొంత సామర్థ్యమును మనము కలిగి యున్నాము మరియు దేవత్వములోని వ్యక్తులు వారు కోరిన విధముగ దేవుని రాజ్యమును విస్తరింపజేయుటకు మన పాత్ర లేకుండ జరిగిం చుట వారి చిత్తముకాదని అగుపించుచున్నది. ఎక్కువ మంది కుమారులను దేవుడు కోరుచున్నాడు ఆయన సంపాద్యము పొందునట్లు మన సొంత సామర్థ్యముతో దేవుడిచ్చిన తలాంతులను ఉపయోగించని క్రైస్తవులకు శ్రమ. ఎవరైతే తలాంతులను ఉపయోగించుదురో తీర్పుదినము వారికి బహుమానము నిచ్చు గొప్పమహాదినమగును. తలాంతులు ఉపయోగించని వారికి అది నిజముగ ఎంతో

దుఖఃకరమైన దినమగును. సంఖ్యలో గాని, నాణ్యతలో గాని సంపాద్యము లేని యెడల మనలను దేవుడు దయ చూపునా?

అనేక మందికి భయము పుట్టించునట్లుగా తీర్పు దేవుని కృపననుసరించి కాక క్రియలను బట్టి జరుగును. "క్రీస్తునందు" పరలోకసంబంధమైన స్థలములలో లభ్యమౌ ఆత్మ సంబంధమైన ప్రతీ ఆశీర్వాదమును ఇప్పుడు క్రైస్తవులకు అను గ్రహింపబడెను (ఎఫెసీ. 1:3; 2:6). "సత్క్రియల యందాసక్తిగల" శిష్యులను ఉత్పత్తి చేయుటకు మన ఆశీర్వాదములు ఉద్దేశింపబడినవి (తీతు 2:14). మన సత్క్రియలను బట్టి తీర్పులో సంపాద్యము తెలియజేయబడును. కేవలము భక్తిగా యుండినంత మాత్రాన సరిపోదు. జీవనియమును బట్టి మన వ్యక్తిత్వములను, శీలమును మనము నిర్మించుకొనవలసి యున్నది. పాపమరణముల నియమము నుండి మనకు స్వాతంత్ర్యమునిచ్చు నియ మమే జీవనియమము. యేసు చెప్పినది మనం గుర్తుంచుకొనవలెను.

*ప్రభువా, ప్రభువా, అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యములో ప్రవేశింపడుగాని పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును. మత్తయి 7:21*

జీవ నియమము ప్రకారము క్రైస్తవుని పరిశుద్ధత కొనసాగుచున్నందున వచ్చు ఫలితము మనము దేవుని ఎరుగుట. అనగా, యేసు మనకు చూపించిన విధానములో జీవమును గూర్చియు, ఇతరులను గూర్చియు మనమాలోచించుదుము. కావున తీర్పు మన విశ్వాస ప్రేమలద్వారా ప్రేరేపింపబడిన మన యొక్క పనులను గూర్చిన నిష్పక్షపాతముగా విలువకట్టు విధానమై యుండును (1 పేతురు 1:17; 1 కొరింథీ. 13:1-3). ఏ నియమమును దేవుడు మన హృదయములలోను మనస్సులలోను వ్రాయ గోరుచున్నాడో అదే నియమము ద్వారా మనము తీర్పు తీర్చబడుదుము (యాకోబు 2:21; హెబ్రీ. 10:16,17). యేసుక్రీస్తును, దేవుని ఎరుగుటయనునది క్రొత్త నిబంధన ఫలితమైన యెడల, అదేసూత్రము ఆధారముగా తీర్పు జరుగును అనగా "దేవుని మనమెంత బాగుగా ఎరుగుదుము?"

ప్రవర్తనయనునది సాధారణముగా మన శీలమును బాగుగా ప్రతిబింబింపజేయు అంశమైయున్నందున మన ప్రవర్తనాసరళి, క్రియలు అను వాటిని గూర్చిన మన తీర్పు నిజముగా మన శీలమును గూర్చిన తీర్పుగా వుండును. మనము యేసును ఎరిగి ఆయనను ప్రేమించిన యెడల ఆయన ప్రవర్తించిన మార్గములోనే మనమును ప్రవర్తించుదుము. ఆయన యొక్కయు, తండ్రి యొక్కయు క్రియలను మనము చేతుము (యోహాను 6:28,29 14:15). "*ఆ దినమందు అనేకులు నన్ను చూచి-ప్రభువా, ప్రభువా, మేము నీ నామమున ప్రవచింపలేదా? నీ నామమున దయ్యము లను వెళ్ళగొట్టలేదా? నీ నామమున అనేకమైన అద్భుతములు చేయలేదా? అని చెప్పు దురు. అప్పుడు - నేను మిమ్మును ఎప్పుడును ఎరుగును అక్రమము చేయువారలారా, నాయొద్దనుండి పొండని వారితో చెప్పుదును*" (మత్తయి 7:22,23) అని కూడా యేసు పలికెను. దేవుని రాజ్యములో ప్రాముఖ్యమైన ప్రతి విషయమును గూర్చి యేసు మరియు అతడు, ఆమె ఎలా అనుభూతి చెందుతారో అనునది, తీర్పు దినమునవ్యక్తి గతముగా ప్రతి ఒక్కరి కొరకు తప్పక బయలుపరచబడుతుంది. ఇది క్రొత్తగా ఒకరి నొకరు పరిచయం చేసుకొనే సమయం కాదు, పాత పరిచయస్తులను గుర్తించే సమయం - నా ప్రభువు, ఆయన సేవకుడు.

సమస్తమును ఎరిగినవాడైన ఒక న్యాయాధిపతిని మనము కలిగియున్నందున మనము సంతోషించుచున్నాము, తీర్పు తీర్చు పని మనుష్యునికైతే అత్యంత క్లిష్టమైనది అగును. కాని యేసుక్రీస్తు ఎంతో చక్కగ ఆ పనిని చేయగలడు. కనికరము చూపువానికి కనికరము చూపబడును కాని "ప్రతివానికి వాని వాని క్రియలచొప్పున" యేసు ప్రతిఫలము యిచ్చును (రోమా. 2:6; యాకోబు 2:13). నేడు మనము ఎట్టిగృహనిర్వాకులమో ఆయన ఎరుగును. అదే మన తీర్పు అగును. తీర్పులో రెండే రెండు సమూహములు వుండును. అవి గొఱ్ఱెలు, మేకలు. గొఱ్ఱెగా కాని మేకగా కాని మనమెట్లగుదుము? యేసుక్రీస్తు నామమున యితరులకు సేవ చేయుట ద్వారా గొఱ్ఱె క్రీస్తుకు పరిచర్య చేయును. గొఱ్ఱెలు ఇతరుల కొరకై ఆహుతి అయ్యే స్వభావము గలవి. మేకలు కేవలము స్వార్థపూరితులై తమకు తామే సేవ చేసి కొందురు. నేడు మేకను పోలియున్న వాడు తీర్పు దినమున మేక వలె వుండును, నేడు గొఱ్ఱెను పోలినవాడు తీర్పు దినమున గొఱ్ఱెవలె వుండును.

తీర్పు ఎందుకు? తీర్పులో ఏమి జరుగును? అను దానికంటే తీర్పు దినము ఎప్పుడు? అనుదానియందు, అధికమైన ఆసక్తి కొందరు కనుపరచుచున్నట్లు అగు పించును. తీర్పు "ఏమిటి, ఎందుకు" అని ఎరిగిన క్రైస్తవుడు "ఎప్పుడు" అను దానిని గూర్చి అధికముగా సంబంధం కలిగి ఉండడు. అపొస్తలుడైన పేతురు యేసు రెండవరాకడను కాలాంతముతో ముడిపెట్టెను 2 పేతురు 3:3-10 వరకు చూడుము. మత్తయి 25:31,32లో తీర్పు ఈ రెండు సంఘటనలతో కలిపి చెప్పబడినది. తండ్రి యైన దేవుడు తప్ప మరెవరును ఆ రోజు ఎప్పుడో ఎరుగరు గనుక, తీర్పు దినమును గూర్చి ఊహించిచెప్పుట తెలివి తక్కువ తనము అగును. "*అయితే ఆ దినమును గూర్చియు ఆ గడియను గూర్చియు తండ్రి మాత్రమే (యెరుగును). గాని, ఏ మనుష్యు డైనను పరలోకమందలి దూతలైనను కుమారుడైనను ఎరుగరని*" యేసు చెప్పెను (మత్తయి 24:36). ఊహపై పట్టువిడువని వారికి అంజూరపు చెట్టును గూర్చిన ఉపమానమును యేసు అనుగ్రహించు చున్నాడు.

*అంజూరపు చెట్టును చూచి ఒక ఉపమానము నేర్చుకొనుడి. అంజూరపుకొమ్మ లేతదై చిగిరించునప్పుడు వసంత కాలము యింక సమీపముగా ఉన్నదని మీకు తెలియును. ఆ ప్రకారమే మీరీ సంగతులన్నియు*

*జరుగుట చూచునప్పుడు ఆయన సమీపముననే, ద్వారముదగ్గరనే యున్నాడని తెలిసికొనుడి.*

*మత్తయి 24:32,33*

అంజూరపు చెట్టు కొమ్మ లేతదై చిగురించునప్పుడు ఇశ్రాయేలు దేశమందు వసంత కాలము సమీపమాయెనని మనమెరుగుదుము. వారది ఎరుగుటకు కారణము వారు చిగురాకులను చూడ గలరు. సుస్పష్టమైన ఆధారమును వారు కలిగియుందురు. అలాగుననే యేసును మేఘముల మీద చూచినప్పుడు తీర్పు సమీపమాయెనని మన మెరుగగలము (మత్తయి 24:30). కాలము అంతమై పోయెననుటకు మేఘముల మీద యేసు రాకడ సుస్పష్టమైన ఋజువు.

## చర్చ కోసం ప్రశ్నలు

1. యేసు యొక్క తదుపరి ప్రత్యక్షత విషయములో అపొస్తలుడైన పేతురు ప్రస్తుత నిర్లక్ష్యతను గూర్చి ఏమని ప్రవచించెను?
2. యేసు యొక్క రాకడను గూర్చి విశ్వాసులైన క్రైస్తవులు ఎట్లు ఆలోచించుదురు?
3. యేసు తనయొక్క తుదుపరి ప్రత్యక్షతను గూర్చి ఎట్లు వర్ణించెను?
4. యేసు తిరిగి వచ్చినప్పుడు జరుగు సంఘటనలను గూర్చిన సాధ్యమైన వరుస క్రమమేమి?
5. యేసు తీర్పు తీర్చుటకు గల ఒక ఉద్దేశమేమిటి?
6. దేవుడు చేసిన పూర్వకాలపు ప్రత్యేకింపులన్నింటికిని రాబోవు ప్రత్యేకింపు ఫలితమునకును గల బేధమేమిటి?
7. క్రైస్తవులు యేసు వంటివారు కావలసియుండగా పగ తీర్చుకొనుట విషయములో తప్పేమున్నది.
8. తీర్పులో ఆశ్చర్యపోవుట ఎవనికైనను ఎందుకు అవసరము?
9. జీవ గ్రంథములో ఎవరి పేర్లు వ్రాయబడినట్లు కనబడవో ఆ మనుష్యులందరు ఎలాగైనను నరకమునకు పోవలసినవారై యుండగా తీర్పులో ఈ భక్తిహీనులు నిలువవలసిన అవసరమేమి?
10. లోకప్రజల తీర్పుకు భిన్నముగా క్రైస్తవుల తీర్పు ఏ విధముగా వుండును?
11. తీర్పు దినమందు శిక్షింపబడినవారుగ నుండబోవు రెండు వర్గములు ఏవి?
12. తన గృహనిర్వాహకత్వపు తీర్పు విషయములో యేసు విలువకట్టు మూడు భిన్నమైన అంశములేవి?
13. క్రైస్తవుల గృహ నిర్వాహకత్వపు తీర్పు కొరకైన సూత్రమేమి? అది ఎట్లు పని చేయును?
14. యేసు ఉపమానములోని తలాంతులను వివరింపుము.
15. ఒక క్రైస్తవుని తలాంతు మరియొక క్రైస్తవుని తలాంతుకంటే దేవుని వాక్యము రూపములో అధికముగా ఎట్లు అనుగ్రహింపబడునో వివరింపుము.
16. దేవుడు మన తలాంతులను వృద్ధి పొందించినప్పుడు మరియేమి వృద్ధి చేయును?
17. మన తీర్పులో ముఖ్యాంశము ఏమైయుండును?
18. దేవుని ఎరుగుట మనకేల ముఖ్యము?
19. న్యాయాధిపతిగా యేసును కలిగియుండుట క్రైస్తవునికేల ఆనందము?
20. ఒక గొఱ్ఱెగా కాని, మేకగా కాని మనమెట్లు కాగలము?